క్లుప్తంగా

వెదుళ్లవలసలో మెగా వైద్యశిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న వైద్య సిబ్బంది

చీపురుపల్లిరూరల్‌(గరివిడి): దివంగత ముఖ్య మంత్రి వై.ఎస్‌.రాజశేఖరరెడ్డి జయంతి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పుట్టినరోజును పురస్కరించుకుని గరివిడి మండలం వెదుళ్లవలస గ్రామంలో వైస్‌ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, సర్పంచ్‌ గుడివాడ తమ్మినాయుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు సాంబశివరాజు ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా రాగోలు జెమ్స్‌ హాస్పిటల్‌, కిమ్స్‌ ఫౌండేషన్‌, రీసెర్చ్‌ సెంటర్‌ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్యశిబిరానికి వెదుళ్లవలసతో పాటు చుట్టు పక్కగ్రామాల నుంచి వచ్చిన 250 మందికి వైద్యులు వివిధ పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా ముందులు అందజేశారు.35 మందిని వివిధ శస్త్రచికిత్సల కోసం రిఫర్‌ చేశారు.

ఉమావీరేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ఉదయభాస్కరుడికి పూజలు చేస్తున్న వేదపండితులు

జామి: ఆర్‌.బి.పురం గ్రామంలోని ఉమావీరేశ్వరస్వామి ఆలయంలో వేదపండితులు సాయి నాన్న ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. 16 మంది వేదపండితులతో కలిసి ఉదయభాస్కరునికి సూర్య నమస్కారాలు, గరుడ పారాయణం,అరుణహోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

23న రేషన్‌డీలర్ల మహాసభ



మాట్లాడుతున్న డీలర్ల సంఘం నాయకులు

మెరకముడిదాం: విజయవాడలో ఈనెల 23వ తేదీన రాష్ట్ర రేషన్‌డీలర్ల మహాసభ నిర్వహించనున్నట్లు మండల డీలర్ల సంఘం నాయకులు ఆదివారం తెలిపారు. కొత్తకర్ర గ్రామంలో డీలర్ల సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు.సంఘ నాయకులు సుంకరి జయసింహనాయుడు, కెంగువ శ్రీనివాసరావు, ఆనంద్‌, ఆదినా రాయణ, బూర్లె వెంకటప్పలనాయుడు, తాడ్డి కన్నయ్య మాట్లాడుతూ మహాసభకు డీలర్లంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. డీలర్ల సమస్యలపై మహాసభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

176 మందికి కంటి పరీక్షలు



వృద్ధురాలికి కంటి పరీక్ష చేస్తున్న ఆప్తాలమిక్‌

మెరకముడిదాం: వైఎస్సార్‌కంటి వెలుగులో భాగంగా స్థానిక పీహెచ్‌సీలో తిరుపతికి చెందిన నవజీవన్‌ సేవాసంస్థ ప్రతినిధి కె.శ్రీధర్‌ఆచార్యా సౌజన్యంతో, సింహాచలం శంకర్‌ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వంహించారు. శంకర్‌ఫౌండేషన్‌ ఆప్తాలమిక్‌ అధికారి అలేఖ్య 176 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో ఏడుగురిని నేత్ర శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు.ఉచితంగా ఆపరేషన్‌ చేసేందుకు వీరిని సింహాచలం తరలించారు. మెరకముడిదాం పీహెచ్‌సీ వైద్యాధికారి కె.అజిత్‌బాబు, సీ.హెచ్‌ఓ.రామారావు, శంకర్‌ ఫౌండేషన్‌ ప్రతినిధి సీ.హెచ్‌.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

తోష్నివాలా జయంతికి ఏర్పాట్లు



పుణ్యగిరి వాకర్స్‌ క్లబ్‌ అధ్యక్షుడు బుగతకు మహాత్మా గాంధీ ఫెలోషిప్‌ అందజేస్తున్న గవర్నర్‌ సత్యం, ఎర్నాయుడు

శృంగవరపుకోట: దివంగత వాకర్‌ తోష్నివాలా జయంతి వేడుకలను అన్ని వాకర్స్‌ క్లబ్బుల్లో ఈనెల 13న ఘనంగా నిర్వహించనున్నట్లు వాకర్‌ డిస్ట్రిక్ట్‌ క్లబ్‌ -102 గవర్నర్‌ కర్రోతు సత్యం తెలిపారు. ఎస్‌.కోట వాకర్స్‌ క్లబ్‌లో తోష్నివాలా జయంతి ఏర్పాట్లను పుణ్యగిరి క్లబ్‌ గవర్నర్‌ సత్యం మాస్టర్‌, రీజనల్‌ కౌన్సిలర్‌ కె.ఎర్నాయుడు పరిశీలించారు. పుణ్యగిరి వాకర్స్‌ క్లబ్‌ అధ్యక్ష, కార్యదర్శి బుగత వెంకటేశ్వరరావు, డబ్ల్యూ.ఎస్‌.శర్మ తదితరులను కలిసి తోష్నివాలా వెల్ఫేర్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో విజయనగరంలోని ఎన్‌సీఎస్‌ థియేటర్‌ వెనుక తోష్నిభవన్‌లో జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పుణ్యగిరి క్లబ్‌లో వేడుకలు నిర్వహించిన అనంతరం, సభ్యులంతా విజయనగరంలో నిర్వహించే వేడుకలకు హాజరు కావాలని కోరారు. పుణ్యగిరి వాకర్స్‌ క్లబ్‌ అధ్యక్షుడు వెంకటేశ్వరరావుకు మహాత్మాగాంధీ ఫెలోషిప్‌ అందచేశారు. రోజూ క్రమం తప్పకుండా నడక, వ్యాయామాలు చేయించాలని, కొత్త క్లబ్బులు ఏర్పాటు చేయాలని కోరారు.

ఘనంగా మంత్రి బొత్స పుట్టినరోజు వేడుకలు

- వైఎస్సార్‌సీపీ చీపురుపల్లి మండల నేతల ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు
- వేడుకలకు హాజరై కేక్‌ కట్‌ చేసిన మంత్రి బొత్స సత్యనారాయణ



శృంగవరపుకోట: మంత్రి బొత్సను కలిసిన ఎమ్మెల్సీ రఘురాజు,తదితరులు



చీపురుపల్లి: మంత్రి బొత్సకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపీ బెల్లాన, జెడ్పీ చైర్మన్‌ శ్రీనివాసరావు, తదితరులు



కొత్తవలస: వాగ్దేవి కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు



శృంగవరపుకోట: మంత్రి బొత్సకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే హైమావతి



చీపురుపల్లి: రక్తదాతలను అభినందిస్తున్న జెడ్పీ చైర్మన్‌ శ్రీనివాసరావు



చీపురుపల్లి: చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్‌ బొత్స సందీప్‌, నాయకులు



మెరకముడిదాం: ఊటపల్లిలో నిర్వహించిన వేడుకల్లో చిన్నారికి కేకు తినిపిస్తున్న సర్పంచ్‌ వెంకటలక్ష్మి



చీపురుపల్లి: మెగావైద్య శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న ఎంపీ బెల్లాన, నాయకులు



చీపురుపల్లిరూరల్‌(గరివిడి): కేక్‌కట్‌ చేస్తున్న గరివిడి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు



గుర్ల: గుర్ల పార్టీకార్యాలయంలో కేక్‌కట్‌ చేస్తున్న సూర్యనారాయణరాజు, తదితరులు

చీపురుపల్లి: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలను స్థానిక మండల పరిషత్‌ కార్యాలయ ఆవరణలో మండల వైఎస్సార్‌ సీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు మంత్రి బొత్స హాజరై కేక్‌ కట్‌ చేశారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌, ఆయన తనయుడు బెల్లాన వంశీకృష్ణ, మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు మంత్రిని సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా పరిషత్‌ చైర్మన్‌ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభించగా, 106 మంది యువకులు రక్తదానం చేశారు. అలాగే అనిల్‌ నీరుకొండ ఆస్పత్రికి చెందిన వైద్య బృందం నేతృత్వంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌ ప్రారంభించారు. 600 మందికి వైద్యులు సాధారణ, ఈసీజీ, ఎకో వంటి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా ముందులు పంపిణీ చేశారు. డాక్టర్‌ బొత్స సందీప్‌ చేతుల మీదుగా వెయ్యి మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే వెయ్యి మందికి అన్నదానం చేశారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు

మంత్రి బొత్సను రాజాం, పాలకొండ ఎమ్మెల్యేలు కంబాల జోగులు, విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌ చీపురుపల్లిలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చీపురుపల్లి ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ, విజయనగరం రోటరీక్లబ్‌ ప్రతినిధులు, మెరకముడిదాం మండలానికి చెందిన డీసీఎంఎస్‌ మాజీ చైర్మన్‌ ఎస్‌.వి.రమణరాజు ఆధ్వర్యంలో మండల నాయకులు, జెడ్పీ డిప్యూటీ సీఈఓ కె.రాజ్‌కుమార్‌, ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, చీపురుపల్లి మేజర్‌ పంచాయతీ సర్పంచ్‌ మంగళగిరి సుధారాణి, ఏఎంసీ చైర్మన్‌ దన్నాన జనార్దనరావు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, మీసాల విశ్వేశ్వరరావు, తాడ్డి వేణు, బూర్లె నరేష్‌, పొట్నూరు సన్యాసప్పలనాయుడు, బెల్లాన బంగారునాయుడు పాల్గొన్నారు.

గరివిడిలో..

చీపురుపల్లిరూరల్‌(గరివిడి): గరివిడి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంత్రి బొత్స సత్యానారాయణ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్‌ కట్‌ చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్‌ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణంనాయుడు, వైస్‌ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, నాయకులు ఎలకల అప్పల నాయుడు, లెంక శ్రీరాములు, పొన్నాడ కుమార్‌, ముల్లు రాంబాబు, వలిరెడ్డి లక్ష్మణ, కుమార్‌, కాంతారావు, సూర్యారా వు, సంజీవరావు,జమ్ము సతీష్‌ పాల్గొన్నారు.

గుర్లలో..

గుర్ల: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంత్రి బొత్స పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు కేక్‌ కట్‌ చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బధిర విద్యార్థులకు అన్నదానం

కొత్తవలస: మంత్రి బొత్స పుట్టినరోజు వేడుకలను తుమ్మికాపల్లి సమీపంలోని వాగ్దేవి కళాశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాగ్దేవి విద్యాసంస్థల అధినేత కోట్ని మహేశ్వరరావు ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో భారీ కేక్‌ కట్‌చేశారు. అనంతరం కోటపాడు రోడ్డులోని చైతన్య బధిరుల పాఠశాలలో 120 మంది విద్యార్థులకు అన్నదానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్‌ కుమార్‌బాబు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు...

శృంగవరపుకోట: మంత్రి బొత్స సత్యనారాయణను ఎస్‌.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, గుడివాడ రాజేశ్వరరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తదితరులు విజయనగరంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఊటపల్లిలో..

మెరకముడిదాం: మండలంలోని ఊటపల్లి గ్రామంలో మంత్రి బొత్స సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలను ఆయన సోదరి, ఊటపల్లి సర్పంచ్‌ సంగంరెడ్డి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారుల మధ్య కేకు కట్‌ చేశారు. అనంతరం గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. సంగంరెడ్డి అప్పలనాయుడు, సంగంరెడ్డి రమణ,సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గిరిసీమపై సంక్షేమాభివృద్ధి సంతకం

- గంట్యాడ మండలంలో ఏడు గిరిశిఖర గ్రామాలు
- ఈ గ్రామాల్లో జనాభా : 1,800
- మైదాన ప్రాంతాలకు దీటుగా అభివృద్ధి, ఇంటింటికీ పథకాలు
- నాలుగేళ్లలో 210 పింఛన్లు అందజేత
- సుమారు రూ.2కోట్ల వ్యయంతో బ్రిడ్జి, రోడ్డు నిర్మాణం
- గిరిశిఖర పాఠశాలల్లోనూ నాడు-నేడు పనులు



అద్దతీగ గ్రామంలో నాడు- నేడు ద్వారా ఆధునీకరించిన ప్రాథమిక పాఠశాల



అద్దతీగలోని పాఠశాలలో బెంచీలపై కూర్చుని చదువుకుంటున్న గిరిజన విద్యార్థులు



ఎగువ కొండపర్తిలో ఫించను అందజేస్తున్న వలంటీర్‌ (ఫైల్‌)



చిలకల గెడ్డ వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి



అద్దతీగలో నిర్మాణంలో ఉన్న ఇళ్లు



దిగువ కొండపర్తిలో ఫ్యామిలీ డాక్టర్‌ వైద్య శిబిరం (ఫైల్‌)

గంట్యాడ: గిరిశిఖర గ్రామాలంటే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటాయని, అక్కడి ప్రజలు కనీస సౌకర్యాలు లేక సమస్యలతో సహవాసం చేస్తూ, నానా అవస్థలు పడుతూ జీవిస్తుంటారనే ది ఇకపై గతం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంట్యాడ మండలంలోని గిరిశిఖర గ్రామాల ప్రజలు కష్టాలు ఒక్కొక్కటీ తీరుతున్నాయి. సంక్షేమ పథకాలు గిరిశిఖర గ్రామాల తలుపు తడుతున్నాయి. మండలంలోని అద్దతీగ, డి.కె.పర్తి, రేగలపాలెం, ఎ.కె.పర్తి, భీమవరం, అలపర్తి, బి.టి.గరువు ఏడు గిరిశిఖర గ్రామాలు ఉన్నాయి. ఈగ్రామాల్లో 1,800 మంది జనాభా నివసిస్తున్నారు. వీరిలో 900 మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడి ప్రజలు పోడు వ్యవసాయం, అటవీ పంట ఉత్పత్తులను విక్రయించుకుంటూ వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తుంటారు. సరైన రోడ్డు సదుపాయం లేక ఆపద సమయాల్లో తీవ్ర ఇబ్బంది పడేవారు. ఈ గ్రామాల అభివృద్ధిని, ఇక్కడి ప్రజల సంక్షేమాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదు. గత ప్రభుత్వంలో అరకొరగా అమలు చేసిన పథకాలు సైతం గిరిజనుల చెంతకు చేరేవి కావు. దళారులు, అప్పటి అధికార పార్టీలోని చోటా మోటా నాయకులు గిరిజనుల పేరిట వాటిని కాజేసేవారు.

మైదాన ప్రాంతాలతో సమానంగా..

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల మంజూరు, వాటిని లబ్ధిదారులకు చేరవేయడంలో దళారులు, నేతలకు ప్రమేయానికి చెక్‌ పడింది. మైదాన ప్రాంత ప్రజలకు ఏవిధంగా అయితే పూర్తి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారో, ఈ గిరిశిఖర గ్రామాల ప్రజలకు కూడా అదే విధంగా పథకాలు అందుతున్నాయి. పథకాలకు సంబంధించిన డబ్బులు గిరిజనుల బ్యాంకు ఖాతాల్లో జమవుతుండడంతో పాటు మైదాన ప్రాంతాల్లో వలే ఈ గ్రామాల్లో కూడా వలంటీర్లు తలుపు తట్టి సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందిస్తున్నారు. అలాగే వైఎస్సార్‌ చేయూత, ఆసరా, అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన,విద్యాకానుక, జగనన్న వసతిదీవెన, వైఎస్సార్‌ రైతుభరోసా, ఇళ్లు ఇలా ప్రతీ సంక్షేమ పథకం గిరిజనుల చెంతకు ప్రభుత్వం చేరవేసింది. గతంలో రేషన్‌ సరుకుల కోసం ఇక్కడి ప్రజలు నానా అవస్థలు పడేవారు. ప్రస్తుతం ఇంటింటికీ వెళ్లి రేషన్‌ అందిస్తున్నారు. ఈ గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్‌ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నారు. ఎత్తయిన కొండ ప్రాంతం అయినప్పటికీ వైద్య సిబ్బంది షెడ్యూల్‌ ప్రకారం వెళ్లి ప్రజలకు వైద్యసేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఏడు గిరిశిఖర గ్రామాల్లో 68 ఇళ్లు నిర్మిస్తున్నారు. ఇందులో 12 పూర్తయ్యాయి. మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. 2019 ముందు వరకు ఈ గ్రామాల్లో 112 మందికి మాత్రమే పింఛన్లువచ్చేవి. జగన్‌మోహన్‌ రెడ్డి సీఎం అయిన తర్వాత వీటి సంఖ్య 210కి చేరింది. అలాగే గిరిశిఖర ప్రాంతంలోని పాఠశాలల్లో కూడా నాడు-నేడు పథకం ద్వారా స్కూళ్లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. మొదటి విడతలో ఇక్కడి అద్దతీగ గ్రామ పాఠశాలలో రూ. 10 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారు.

రూ. 2 కోట్లతో బ్రిడ్జి, బీటీ రోడ్డు నిర్మాణం

ఈగిరిజన గ్రామాలకు వెళ్లడానికి సరైన రోడ్డు సదుపాయం లేదు. అనంతగిరి మండలం చిలకల గెడ్డ వద్ద వాగు దాటి ఈ గ్రామాలకు వెళ్లాలి. వర్షాకాలంలో చిలకలగెడ్డ వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉంటుంది. ఆ సమయంలో రాకపోకలు నిలిచిపోయేవి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడి ప్రజల కష్టాలను తీర్చేందుకు చిలకలగెడ్డ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి, బీటీరోడ్డు నిర్మాణానికి సుమారు రూ. 2 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రస్తుతం ఈ పనులు జరుగుతున్నాయి. బ్రిడ్జి నిర్మాణ పనులు 50 శాతం వరకు పూర్తయ్యాయి.

లంచం లేకుండా పథకాలు



నా పేరుమీద రెండెకరాల భూమి ఉంది. గత మూడేళ్లుగా రైతు భరోసా డబ్బులు బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తోంది. ఒక్కపైసా లంచం లేకుండా పథకాలు అందుతుండడం ఆనందంగా ఉంది. గిరిజనుల అభివృద్ధి కృషి చేస్తున్న సీఎం జగన్‌కు మా మద్దతు ఉంటుంది.

– పల్లి రామయ్యమ్మ, అద్దతీగ గ్రామం.

ఉదయం 5 గంటలకే పింఛన్‌ ఇస్తున్నారు



ప్రతి నెలా ఉదయం 5 గంటలకే వలంటీర్‌ ఇంటికి వచ్చి పింఛన్‌ డబ్బులు ఇస్తున్నారు. గతంలో పింఛన్‌ కోసం పంచాయతీ కార్యాలయం వద్ద గంటల తరబడి నిరీక్షించేవారం. ఇప్పుడు సీఎం జగన్‌ దయ వల్ల వలంటీర్‌ మా ఇంటికే వచ్చి ఇస్తున్నారు. పంచాయతీ కార్యాలయానికి తిరగాల్సిన పనితప్పింది.

– సుక్రు గంగమ్మ, దివ్యాంగురాలు, అద్దతీగ గ్రామం

గిరిజనుల అభివృద్ధికి సీఎం కృషి



గిరిజనుల అభివృద్ధి సీఎం జగన్‌మోహన్‌ రెడ్డి విశేష కృషి చేస్తున్నారు. సంక్షేమ పథకాలు మైదాన ప్రాంత ప్రజలతో సమానంగా గిరిజనులకు అందేవిధంగా చర్యలు తీసుకున్నారు. గిరిశిఖర గ్రామాల్లో అర్హులందరికీ పథకాలు అందిస్తున్నాం. ఆయా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నాం.

– పీరుబండి హైమావతి, గంట్యాడ ఎంపీపీ .

నేడు మంత్రి బొత్స పర్యటన



వేపాడ: వల్లంపూడిలో మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వేపాడ: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మండలంలో సోమవారం పర్యటించనున్నారని ఎంపీపీ సత్యవంతుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గుబాబు ఆదివారం తెలిపారు. ఉదయం 11గంటలకు వల్లంపూడిలో గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభిస్తారని, అనంతరం వేపాడ మండలపరిషత్‌ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి తదితర అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొంటా రని, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని కోరారు. మంత్రి పర్యటన ఏర్పాట్లను వల్లంపూడిలో తహసీల్దార్‌ ప్రసన్నకుమార్‌, ఎంపీడీఓ బి.ఎస్‌.ఎన్‌.కె.పట్నాయక్‌, , జెడ్పీటీసీ ఎస్‌.అప్పారావు, గ్రామ ఉపసర్పంచ్‌ రుద్ర వెంకటరావు పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి పరిశీలించారు. అలాగే బానాది గ్రామ సచివాలయ నూతన భవనాన్ని సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రారంభించనున్నారని పంచాయతీరాజ్‌ ఏఈ ఆలీ తెలిపారు.

పకీరుకిట్టాలి సచివాలయ భవనం ప్రారంభం నేడు

గుర్ల: పకీరుకిట్టాలిలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాయల భవనాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్‌ మజ్జి శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించనున్నారని ఎంపీటీసీ బూర్లె జోగినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాగోలు నాగేష్‌ ఆదివారం తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

మెగా వైద్య, రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న డాక్టర్‌ నితీష్‌ నేమాని



వైద్య శిబిరంలో ఓపీ వివరాలు నమోదు చేయించుకుంటున్న ప్రజలు

కొత్తవలస: మండలంలోని కాటికాపల్లి గ్రామంలో విశ్వం హెల్త్‌కేర్‌ హాస్పిటల్‌ వ్యవస్థాపకులు డాక్టర్‌ నేమాని విశ్వనాథం 67వ జయంతి సందర్భంగా విశాఖపట్నానికి చెందిన ఎల్‌జీ హాస్పిటల్స్‌, విశ్వం హెల్తెకేర్‌ హాస్పిటల్స్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ నేమాని నితీష్‌ ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య, రక్తదాన శిబిరం నిర్వహించారు. కాటికాపల్లితో పాటు చుట్టు పక్క గ్రామాల నుంచి వైద్య శిబిరానికి వచ్చిన 350 మందికి ఎల్‌జీ హాస్పిటల్‌కు చెందిన 13 మంది వైద్యనిపుణులు ఈసీజీ, మధుమేహం, బీపీ పరీక్షలతో పాటు సాధారణ వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెరుగైన వైద్యం అవసరమైనవారిని ఎల్‌జీ హాస్పిటల్‌కు రిఫర్‌ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రెడ్‌ క్రాస్‌ సొసైటీ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో గ్రామానికి చెందిన 40 మంది యువత రక్తదానం చేశారు. గుండె వైద్యనిపుణులు రాజేష్‌, కేజీహెచ్‌ గైనిక్‌ ప్రొఫెసర్‌ విజయకుమారి, చెవి, ముక్కు, గొంతు నిపుణులు సుప్రదీప్‌, సర్జన్‌ జోగేంద్ర, దంతవైద్య నిపుణులు శిరీష, కుందన, జనరల్‌ ఫిజీషియన్‌ భరద్వాజ్‌ పాల్గొన్నారు.

ఘనంగా ఆటో డే

విజయనగరం టౌన్‌: లక్షలాది మంది ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఏఐఎఫ్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి నారాయణరావు, అప్పలరాజురెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఆటో డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆటో కార్మికులపై వేస్తున్న చలానాల ను రద్దు చేయాలని కోరారు. సీహెచ్‌. ధర్మ, జి. నారాయణరావు,ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐది అలుపెరగని పోరాటం



ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్లీనరీ సమావేశాల్లో పాల్గొన్న ప్రతినిధులు

చీపురుపల్లి: విద్యారంగ సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ అలుపెరగని పోరాటం చేస్తోందని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పావని అన్నారు. పట్టణంలోని శ్రీనివాసా జూనియర్‌ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ కోసం, ప్రభుత్వ విద్య బలోపేతం కోసం ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం స్పందిస్తోందన్నారు. విద్యార్థులను సమీకరించి ఒకతాటిపైకి తీసుకొచ్చి విద్యార్థుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేస్తోందన్నారు. జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలోమెస్‌ చార్జీలు పెంచాలని, శాశ్వత ఉద్యోగులను నియమించాలని, ప్రభుత్వ జూనియర్‌, డిగ్రీ కళాశాలలకు సొంత భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, పాలిటెక్నికల్‌, ఐటీఐ, ఒకేషనల్‌ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలని, జిల్లాలో విద్యార్థులకు సరిపడా బడి బస్సులు నడపాలని ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా ప్లీనరీ సమావేశంలో తీర్మానం చేశామని చెప్పారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్‌.వెంకటేష్‌, కార్యదర్శి పి.రామ్మోహన్‌, చీపురుపల్లి మండల అధ్యక్షుడు, వంశీ, కార్యదర్శి వెంకీ పాల్గొన్నారు.

సాయం చేసే చేతులు మిన్న..



నిరుపేదలకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఈశ్వర్‌కౌశిక్‌, తదితరులు

విజయనగరం: నలుగురికీ సహాయపడేవారు చిరస్థాయిగా నిలిచిపోతారని జిల్లా కబడ్డీ అసో సియేషన్‌ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు జి.ఈశ్వర్‌కౌశిక్‌ అన్నారు. ఆదివారం స్థానిక రైల్వేస్టేషన్‌ రోడ్డులో అమ్మ సేవాసొసైటీ ఆధ్వర్యంలో 60 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులను ఆయన చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలను ఆదుకునేందుకు అమ్మా సేవా సొసైటీ ఇటువంటి వితరణ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నా రు. కార్యక్రమంలో సేవా సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.